REGD. NO. H 18

విడిప్రతి 0-25 పై.

21-6-68 శుక్రవారం

ఫోన్ : 335. స్థాపితం : 1908.

బొమ్మిన సుబ్రహ్మణ్యం

అండ్ సన్స్,

సంతపేట – నెల్లూరు

డీలర్లు: ఐరన్, హార్డువేరు, రంగులు, అన్నిరకములు టూల్సు, శానిటరీవేరు, కూకములు, కొలతలు. మేము అన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్లకు కావల సిన సరుకులు వెంటనే సప్లయి చేయ గలము. "AVERY" స్టాటుఫారం కాటాలు రెడీగాయున్నవి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 25

PEN HOUSE

పెన్ హౌస్

ట్రంకురోడ్ – నెల్లూరు

★ ★ ★

అన్నిరకముల పేనాలు.

బాల్ పేనాలు విక్రయించబడును.

రిపేరు చేయబడును.

# సుందరయ్య మళ్లీ మొదటికొచ్చారు!

## ఇక ఒకేఒక కమ్యూనిస్టుపార్టీ అసాధ్యం– మాజీ మార్క్సిస్టులైన కాంగ్రెస్ వాదులే ఎక్కువగా కనుపించవచ్చు!



పుచ్చలపల్లి సుందరయ్యగారిని చూసి ఒకవిధంగా జాలిచెందవలసి వస్తుంది. ముప్పైసంవత్సరాల క్రితం, ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణ బాధ్యత నెత్తిన వేసుకొని ఆయన ఎంతో విజయాన్ని సాధించారు. పార్టీయంత్రాంగాన్ని బల మైన గ్రామకమిటీల స్థాయినుండి, రాష్ట్ర కార్యదర్శివర్గందాకా పటిష్టంగా నిర్మిం చారు. పార్టీకి ఒక పత్రిక-సాహిత్య ప్రచు రణలాంటి సౌకర్యాలను ఏర్పరచారు. ఇందులో చండ్ర రాజేశ్వరరావుగారిలాంటి కార్యదక్షులపాత్ర లేకపోలేదు. కాని సుందరయ్యగారిదే ప్రధానమైనపాత్ర.

నాలుగు సంవత్సరాల క్రితం, భా. క. పార్టీ నుండి విడిపోయినప్పుడు సుంద రయ్యగారు నిర్విరామకృషితో నిర్మించిన యంత్రాంగాన్నంతా వదలుకోవల్సివచ్చింది. మళ్ళీ కొత్తపునాదులు కట్టడం ప్రారంభ మయాయి. ఇంతలో మరో చీలిక.

నాగిరెడ్డి, చండ్ర పుల్లారెడ్డి ప్రభృతు లను పార్టీ క్రమశిక్షణకు లోబడేట్టు చేయ డానికి, వారి కార్యకలాపాలను అదుపులో వుంచడానికి, సుందరయ్యగారు అఖిల భారతపార్టీప్రధాన కార్యదర్శిగా చేయ వలసినదంతాచేశారు. చివరకి రాష్ట్రకమి టీలో తిరుగుబాటు మూఠాకు సంఖ్యాబలం హెచ్చుగావుంటే, తగ్గించడానికని 'లాయ లిస్టులు' కొందరిని పార్టీకమిటీలో సభ్యు లుగా నియుక్తులనుచేశారు. ఐనా ప్రయో జనం లేకపోయింది పార్టీనుంచి నాగిరెడ్డి ముఠాను (వీరినే నక్సల్ బారీవర్గమనికూడా అంటారు) బహిష్కరించవలసివచ్చింది.

సుందరయ్యగారు మళ్ళీ మొదటికి వచ్చారు ఆంధ్రలో. నాగిరెడ్డిగారి నిష్క్ర

**మా హైదరాబాదు విలేఖరి**

మణ అంటే ఆంధ్రలో పార్టీ యంత్రాంగం పైనుంచి క్రిందిదాకా దాదాపుగా స్తంభించి పోవడమే. కొన్నిమాసాల క్రితం, పశ్చిమ గోదావరి జిల్లాలో రాష్ట్రపార్టీ ప్లీనంలో, పార్టీ నాయకత్వాన్ని కొత్త రివిజనిస్టులుగా వర్ణిస్తూ తీర్మానించారు కార్యకర్తలంతా. పశ్చిమ బెంగాల్ లో జరిగిన అఖిల భారత పార్టీ మహాసభలో ఈ నక్సల్బరీ వర్గం ఇంకా బలంగా రూపొందింది. నాలుగు సంవత్సరాల క్రితం సుందరయ్యగారు అఖిలభారత కమ్యూనిస్టు (డాంగే) పార్టీ నుంచి వైదొలగినప్పుడు, సుందరయ్య గారికి అయిన సహచరులు అనకవర్లాలైన వారు పలువురు వున్నారు. ఈ సారి ఆ అనుకూల్యంకూడాలేదు సుందరయ్యగారికి.

అసలే ఆంధ్రలో కమ్యూనిస్టువుద్యమం చీలిపోయి బలహీనపడి తన రాజకీయ ప్రాబల్యాన్ని చాలావరకు కోల్పోయింది. నిరుడు జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలి తాల ఈవిషయాన్ని ప్రస్ఫుటంచేశాయి. ఈ కొత్తచీలికతో మార్క్సిస్టు కమ్యూనిస్టులు మరింత బలహీనపడడమేకాక, కమ్యూనిస్టు కార్యకర్తలు పలువురిలో నిరాశను కలి గించక మానదు. ఇలాంటి పరిస్థితిలో కమ్యూనిజమును వదిలి బైటికివచ్చినవారు గతంలో కమ్యూనిస్టు వ్యతిరేకులుగా మారారు. పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ సారి ఈ కొత్తచీలిక మూలంగా మాజీ మార్క్సిస్టులైన కాంగ్రెస్ వాదులు హెచ్చుగా కనిపించవచ్చునేమో. అంతేకాని రాష్ట్ర కమ్యూనిస్టు (డాంగే) పార్టీ కార్యవర్గం తీర్మానించినట్టు, విజ్ఞప్తి చేసినట్టు వీరంతా తమ తప్పులను తెలుసు కొని దేశమంతా ఒకేఒక కమ్యూనిస్టు పార్టీ నిర్మాణోద్యమంలో భాగస్వాము లవుతారనుకోవడానికి అస్కారంలేదు.

—

### ఒంగోలు జిల్లా అక్టోబరు 2 తేది అవతరణ?

ఒంగోలు కేంద్రంగా కొత్త జిల్లా అక్టోబరు 2 తేది అవత రించగలదని విశ్వసనీయమైన వార్త.

నెల్లూరుజిల్లాలోని కందు కూరు, దర్శి, పొదిలి తాలూ కాలు పూర్తిగాను కనిగిరిలోని కొంతభాగం ఈ కొత్తజిల్లాలో చేర్చబడుతాయనిఅంటున్నారు.

# చీఫ్ సెక్రెటరీ శ్రీ రాజు 'ఎక్స్ మినిస్టరే' కాదు మంత్రివర్గంలో నెం. 2!

( మా హైదరాబాదు విలేఖరి )

తెలంగాణా ఎజిటేషనుసంఘం వార్షికో త్సవంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి, రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎం. టి. రాజుగారిని "ఎక్స్ మినిస్టరు" అదనపు మంత్రి (?) గా వర్ణించారు. అయన్ని మంత్రివర్గంలో నెం. 2 గా వర్ణించినా సత్యానికి దూరంకాదని పలువురు మంత్రులే చెప్పేస్తున్నారు.

ఈ నాడాంధ్రలో "వర్గం, వరి, బ్రహ్మానందరెడ్డి" మాత్రమే. ఎక్కడ చూచినా వినిపిస్తాయని ఒక ప్రముఖ ఆంగ్లపత్రికా విలేఖరి ఇటీవల రాజధానిని సందర్శించి తన వ్యాసావళిలో పేర్కొ న్నారు. రాష్ట్రానికిసంబంధించినంతవరకూ అది నిజమయితే, రాష్ట్రప్రభుత్వాని కి పరిపాలనకు సంబంధించి బ్రహ్మా నందారెడ్డిగారు – ఎం. టి. రాజుగారు అని చెబితే అతిశయోక్తి కాదు. వీరిద్దరే పరిపాలనసంతానిర్వహిస్తున్నారు, మిగత వారంతా ఉత్సవ విగ్రహాలేనని భావం అందులో ముఖ్యంగా మంత్రుల్లో బాగా పొడచూపుతున్నది. ఒక టి. టి. రాజు గారే తనకు ప్రత్యేక ప్రతిపత్తి, వ్యక్తిత్వం వున్నట్టు నిరూపించుకో గలుగుతున్నారు. ఇందుకు కూడా బ్రహ్మానంద రెడ్డిగారు ఆయనపట్ల చూపుతున్న ప్రత్యేకమైన అభి మానమే కారణమని కొందరు మంత్రులు, ఆ అదృష్టానికి నోచుకోనివారు భావిస్తు న్నారు. ఏమైనా అనంతపురంపుట్టి బ్రహ్మా నందరెడ్డి మంత్రివర్గం-అన్న నానుడి బాగా ప్రచారంలోకి వస్తున్నది. ఇది బ్రహ్మానందరెడ్డిగారికి తెలుసో తెలియదో తెలియదు. పైకిమాత్రం ఇటీవల విలే కరులతో మాట్లాడుతూ మంత్రుల్లో ఏ ఒక రిద్దరితో మినహా ఇతర్లకు పొరపాటలు లేవనడం గిట్టించడన్నారు. తన క్రింద కొంత బలం చాలావున్నమాట నిజమేకాని, వీరికి సంబంధించిన పైళ్ళు ఎట్టిపరిస్థితి లోను తనవద్దకు రాక తప్పదుకదా అన్నారు.

—



దాన కళాప్రపూర్ణ

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి

గృహదానం సంస్తవనీయం

ఔదార్యానికి, దానపరతకు తరతరాలుగా అఖండఖ్యాతి పొందిన రేబాల కుటుంబీకుడైన శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారు తన భూరిసౌధాన్ని శిశువైద్య కేంద్రానికి దానంచేసి చరి తార్థుడైనాడు. ఔదార్యంలో ఔన్నత్య శిఖరాలందుకున్న శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారిని ఈ తరుణంలో అభినందిస్తూ వారికి ఆయురారోగ్య భాగ్యాలు ప్రసాదించవలసినదిగా సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాము.

—నెల్లూరు పైనాన్సు కార్పొరేషన్,

602, కస్తూరిదేవినగర్, నెల్లూరు.

వయసుకు చిన్న — ఘనతకు మిన్న

# సుధీర్ రెడ్డి — తోటసేద్యంలో అతని ఘనత

1966 లో ఉన్నారెడ్డి సుధీర్‌రెడ్డి- అన్న తెనుగురైతుకు భారతప్రభుత్వం 'ఉద్యాన పండిత్' బిరుదం ఇచ్చినపుడు చాలమంది ఆశ్చర్య చకితు య్యారు.

ఆ ఆశ్చర్యానికి కా ర ణా లు చాలానే వున్నాయి:

భారత ప్రభుత్వంవారి బహుమతి నందు కున్నవాడు అనగానే తలనెరిసిన ఏ యాభై యేళ్ళ రైతో - అనుకోవడం సహజం. కాని సుధీర్‌రెడ్డి వయస్సు అప్పటికి 26 ఏళ్ళే!

ఏ అరఎకరాలో నో, అయిదెకరాల్లోనో బాగా కృషిచేస్తే, పండ్లు పండిస్తే 'ఉద్యాన పండిత్' బిరుదు రావచ్చు. కాని సుధీర్ రెడ్డి పండ్లతోట విస్తీర్ణం 260 హెక్టార్లు! దేశమంతటిలోనూ ఇంత పెద్ద పండ్లతోట ఇంకెక్కడా లేదేమో.

ఈ బిరుదునూ, బహుమతిని తెచ్చిన తోట ఏడేళ్ళకింద ఉత్త బీడుగావుండింది- అని తెలుసుకుంటే ఇంకా ఆశ్చర్యంగా వుంటుంది.

నల్గొండ జిల్లా సూర్యాపేటకు 20 మైళ్ళలో వున్న ఎర్రవహాడ్ గ్రామం రైతు శ్రీ సుధీర్‌రెడ్డి. అతడు కాలేజీలో చదువు తుండగా 1959 లో చదువుచాలించి వ్యవ సాయం చేపట్టవలసి వచ్చింది.

తమకు చెందిన ఇంత విశాలమైన బీడు భూమిని చూచి నిరుత్సాహపడలేదు సుధీర్. తనపేరుకు తగినట్లుగానే ధీరగుణంతో ఆ బీడునుసస్యశ్యామలంచేయసంకల్పించాడు. వ్యవసాయాధికారుల సలహాతో ఒక ప్రణా ళిక వేసుకున్నాడు.

మొట్టమొదటి సంవత్సరం పూనా, గణాం పూర్లనుండి మామిడి అంట్లనుతెచ్చి ఎనిమిది హెక్టార్లలో నాటాడు; అయి దేళ్ళలో తోట 260 హెక్టార్లకు పెరిగింది. ఈ పెద్దతోటలో ఎన్నో ఇతర రకాలతో బాటు, ముఖ్యంగా చెరుకురసం, బేనిషా, మల్గోబా, నీలం, తోతాపురి, అల్ఫాన్సోవంటి రకాలున్నాయి. ఇదిగాక సుధీర్ 20 హెక్టార్లలో సపోటా, 100 హెక్టార్లలో వరి, జొన్నలు, వేరుశనగ, పప్పులు, కాయగూరలు వేశాడు.



నేలను బాగా దున్నడం, నీరుపెట్టడం, రసాయనిక ఎరువులువేయడం:- ఈ మూ డింటివలన పండ్లతోటల నుండి అధిక లాభాలు పొందగలనని తెలుసుకున్నాడు సుధీర్.

అతనిదగ్గర కొన్నిట్రాక్టర్లూ, 25 జతల ఎడ్లూ వున్నాయి.

తోటలో అక్కడక్కడ బావులు తవ్వించి వాటికి పవర్‌పంపులు అమర్చాడు



ఎర్రవహాడ్ (నల్గొండజిల్లా) గ్రామంలోవున్న సుధీర్‌రెడ్డిగారి 260 హెక్టార్లతోట— శాశ్వతంగా నిర్మింపబడిన సిమెంటు కాలువలు.

ఈ యువరైతు. కావలసినచోటికి నీరం దించడానికి తోటంతటా సిమెంటుపూత పూసిన కాలువలున్నాయి. "సిమెంటు కాలువలకు మొదటిఖర్చు కాస్త ఎక్కువ గానే అవుతుంది. కాని కాలక్రమేణా అది లాభదాయకం అవుతుంది. సిమెంటు కాల్వలుంటే నీరు ఇంకిపోదు, వృధాకాదు, గట్లుతెగిపోవడంవంటి ఇబ్బందులుండవు. చిట్టచివరి అంగుళందాకా నీరు సాఫీగా పారుతుంది." అని వివరించాడు సుధీర్ రెడ్డి.

వర్షాలు ప్రారంభమవగానే తోటను నాలుగుసార్లు దున్నించి, జనుము, పిల్లి పెసర, మినుములు చెట్ల వరుసలమధ్య చల్లించి ఆగస్టు, సెప్టెంబరు నెలలలో ఆ మొక్కలను నరదున్నిస్తాడు రెడ్డి. ప్రతిచెట్టుకూ 1.5 కిలోల అమోనియం సల్ఫేటు, 1.5 కిలోల సూపర్‌ఫాస్ఫేటు, 3.5. కిలోల ఆముదపుపిండి వేస్తాడు.

హాపర్ పురుగులు, బూజు తెగులు మొదలయినవాటినుండి రక్షించడానికని చెట్లపై -మొగ్గలు వికసించేముందొక్క సారి, తర్వాత రెండుసార్లూ గంధకపు పొడిని డిడిటితో కలిపి చల్లుతాడు.

ఇంత శ్రమకూ చక్కటి ఫలితమే లభి స్తుంది సుధీర్ రెడ్డి తోట హెక్టారుకు 2500 రూపాయలను - అనగా మిగతా పండ్లతోటలరైతులకన్న మూడింతల ఆదా యాన్నిస్తుంది.

ఇక సుధీర్‌రెడ్డి తోటలోని మామిడి పండ్లనుగురించి చెప్పాలా? ఆ తోట, ఆ చెట్లు, ఆ పండ్లు-బహుమతి నిర్ణాయక సంఘవారిని సంతృప్తి పరచాయి. ఇక మామూలుగా చూచేవారివిషయం వేరుగా చెప్పనక్కర్లేదు.

ఇంతటికృషి, ఇంతటి ఫలసాయం, ఇంతటి ఘనత సాధించిన ఈ ఇరవైయా రేళ్ళ రైతునుచూస్తే "వయసుకు చిన్న, కాని ఘనతకు మిన్నయే సుమా!" అని పిస్తుంది. (ఎస్. బి. యు)

—


ఏంజమూరు గ్రామ పంచాయతివారి

## టెండరు నోటీసు

★★★★★★

ఉదయగిరి తాలూకా, వింజమూరు గ్రామ పంచాయతీ యేరియాలో యీ క్రింద సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు 27-6-68 తేది సాయంత్రము 4 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. దరావత్తు చెల్లించని టెండర్లు తీసుకొనబడవు.

మరియు సదరు పంచాయతీలో ఒక బిల్లుకలెక్టరు పోస్టుకు జీతము 55-1-60-2-70 మరియు మామూలు అలవెన్సులతో పని చేయుటకు 8-వ తరగతికి తక్కువకాని విద్యార్హతలు గలవారినుండి అర్జీలు పైన తెలిపిన తారీ ఖునకు తీసికొనబడును. ఇతర వివరములు ఆఫీసునుండిపొందవచ్చును.

| పనిపేరు | ఎస్టిమేటు మొత్తము | దరావతు | పని పూర్తికావలసిన కాలము |
| --- | --- | --- | --- |
| (1) ఉదయగిరి-కావలి అర్వోదరోడ్డు నుండి బొమ్మరాజుచెర్వు గ్రామం వరకు మట్టిరోడ్డు | రు. 1750/- | రు. 87-50 | 2 నెలలు |
| (2) వడిమూరులో పీర్లచావడి వద్ద మంచినీటిబావిని కట్టుట | రు. 950/- | రు. 47-50 | 2 నెలలు |

—యన్. సుబ్బయ్య,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - గ్రామపంచాయితీ - వింజమూరు - నెల్లూరుజిల్లా.


నూరేళ్లనాటి నెల్లూరు

# జిల్లాలో పోలీసు వ్యవస్థ— నేరాల స్వభావం

:మూలం:
వెలుగుచూడని
క్రైరెల్ గ్రంథం
:సేకరణ:
బం. గో. రె.
ఎల్. ఎస్. కృష్ణమూర్తి

1860 సంవత్సరం నాటిమాట. అప్పటి మద్రాసురాష్ట్ర ఇన్‌స్పెక్టరు జనరల్ గారు చేసిన వాగ్దానం ప్రకారం క్రైరెల్ ను నెల్లూరు ఇన్‌స్పెక్టరు ఆఫ్ పోలీస్‌గా నియా మకంచేసి నెల్లూరు వెళ్ళమని ఆర్డరు వేశాడు. మూడురోజుల తర్వాత అంటే 1860 అక్టోబరు 3 తేదిన ఆ ఆర్డరునుచేత బట్టుకుని క్రైరెల్ మద్రాసునుండి నెల్లూరు బయలుదేరాడు, ఫోర ఎడ్లుల బండిమీద. అప్పటికింకా మద్రాసు- నెల్లూరు రైలు మార్గం యేర్పడలేదు. కార్లు, గీర్లు కూడా వచ్చినట్లులేదు. అందుకనే కాలోలు ఎద్దు బండే శరణ్యమైంది క్రైరెల్‌కు.

రోడ్డుపొడుగునా కలరావ్యాధి విపరీ తంగా సోకివుండినా, బండిలో చిన్నగా ఐదురోజుల తర్వాత, అంటే 1860 అక్టో బరు 8 తేదిన నెల్లూరు చేరుకున్నాడు. ఆరోజే నెల్లూరు రిజర్వు ఇన్‌స్పెక్టరుగా చార్జీతీసుకున్నాడు. అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టరు జేమ్సు విలియమ్ బాలెంటైన్ దొరగారు.

—కొరవ 11 వ పేజీలో


RAMCO సిమెంటురేకులు
అతి శ్రేష్ఠమైనవి
*
— స్టాకిస్టులు —
యం. పెంచలయ్యశెట్టి & బ్రదర్సు
సంతపేట—నెల్లూరు


కొన్ని సలహాలు

## చెఱకు కార్చిపైరు

ఒకసారి చెఱకునునాటి పెంచి పైరు కోశాక, అదేపైరునుండి రెండవసారి అదా

— కొరవ 10 వ పేజీలో




# కథ

# పొరపాటు

నీలాకాశంనుంచి నక్షత్రాలు నూటిగా భూమివైపు చూస్తున్నాయి. సుజాత తెల్లగా కళ్ళు రెప్పపాటులేకుండా ఆకాశం వైపు చూస్తున్నాయి. ఆమెకళ్ళల్లో చలనం లేదు. వాతావరణంగూడా కదలటంలేదు, మెదలటంలేదు. చుట్టుప్రక్కలవున్న చెట్లు దిగాలుపడి చూస్తున్నాయి.

తన విషయంలోని సజాత స్తంభించి పోయింది. అదేవిధంగా నక్షత్రాలు, గాలి, చెట్లు ఆశ్చర్యపోయినట్లు పించింది సుజాతకు. లోకదృశ్యాన్ని తన దుఃఖంగా భావించే కవిహృదయంలా తోచింది ప్రకృతి.

సంఘసేవ చెయ్యటం సుజాతకు ఎంతో అభిలాష. కాలేజీలో చదివేరోజుల్లోనే యీ అభిరుచి ఆమెలో కనుపించింది. విద్యార్థుల సమ్మెల్లో, కాలేజీ సభల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేది. వివాహమైన తర్వాత సుజాతభర్త ఆమె

శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు

ఆశయాలకు అడ్డురాలేదు. ఆమె ఎంతో ఆనందించింది. సంఘసేవ చేస్తూవుంది. అందులో ఆమెకు ఏదో ఆనందం, తృప్తి

అప్పుడప్పుడు ఆమె సృష్టికర్తను నిం దించేది- తనను ఎందుకు మగవాడిగా పుట్టించలేదా అని. మగవాడుగా పుట్టింది వుంటే యింకా ఎంతో ముందడుగువేసి సంఘసేవ చేసివుండేది.

ఈ సంఘసేవా కార్యక్రమాలవల్ల సుజాత ఎంతోమంది మగ, ఆడాతో మాట్లాడవలసివచ్చేది. తనయింటికి ఎంతో మందివచ్చి మాట్లాడి పోతూవుండేవారు. తాను ఒక్కోరాత్రి ఎంతో పొద్దుపోయి యింటికి వస్తూవుండేది.

అచిరకాలంలో సుజాత విమర్శలకు గురైంది. ఆమె పదిమందితో తిరగటం, పొద్దుపోయి యింటికిరావటం, యివి అపార్థాలకు దారితీశాయి.

ఈ అపార్థాలు యీనోటా, ఆనోటా బాగానాని, సుజాత నోటినుకు వచ్చాయి. అసలు వీటికి ముఖ్య కేంద్రస్థానం సుజాత ఎదురింటి నీరజనోరు. నీరజ తనయింటి వరండాలో కూర్చొని నలుగురు చుట్టుప్రక్క అమ్మలక్కలను కూడేసుకొని, ఎప్పుడూ సుజాత విషయాన్ని ఎద్దూరంగా మాట్లాడేది. ఒక్కోప్పుడు సుజాత యింటినుంచి వెళ్ళేప్పుడు, యింటికి తిరిగివచ్చేప్పుడు, నీరజ వరండాలోంచిచూచి, హేళనగా ప్రక్కవారికిచూపి నవ్వేది.

సుజాత భర్త ఎప్పుడూ సుజాతను అనుమానించలేదు. కాని ఆరోజు ఉదయం నుంచి అదోమాదిరిగా వున్నాడు. ఆరోజు ఉదయం నీరజ భర్త ఆహ్వానంపై వారింటికి వెళ్ళివచ్చాడు. అప్పటినుంచి అతను గంభీరంగా వున్నాడు. ఏదోబాధ పడుతున్నట్టున్నాడు.

ఎవరు ఏమనుకన్నా లెక్కచెయ్యలేదు సుజాత. కాని ఆరోజు తనభర్త అలా వుండటంతో, సుజాత చల్లబడింది. భర్తను పలుకరించాలన్నా ఆమెకు ధైర్యం చాల లేదు. ఆరోజు ఏపని చెయ్యాలన్నా మన స్కరించలేదు. ఆరోజు తాను చెయ్యవలసిన పనులు ఎన్నోవున్నా ఒక్కపనిగూడా చెయ్యలేకపోయింది. ఎంతోమంది తన యింటికి వచ్చినా ఒక్కరితోగూడా మాట్లాడలేదు. ఆరోజంతా కాలు బైటపెట్ట లేదు. చీకటిరాత్రి ప్రవేశించగానే మేడమీది కెళ్ళి ఆరుబైట పడుకుంది. ఆమె అనంతమైన ఆలోచనలు, భూమిపైరేగిన దుమారానికి నీలాకాశంలో నక్షత్రాల చిన్న వెలుగు ఆధారంతో సమాధానం వెతుకుతున్నాయి.

ఎవరో తనప్రక్కన వచ్చికూర్చున్నట్లు తోచింది సుజాతకు. ఆకాశం బదులు ఎవరిదో ముఖం కనుపించింది ఆమెకు. వేలాది నక్షత్రాలకు మారుగా తెల్లగా మెరుస్తున్న రెండుకళ్ళు కనుపించాయి.

ఏ సమాధానంకోసం యింతసేపు నక్షత్రాల వెలుగులో ఆకాశమంతా వెతికిందో ఆ సమాధానం, అవశ్యం ఆరెండు కన్నుల కాంతిలో తనపైకి వంగివున్న ఆ అందమైన ముఖంలో చూడగలిగింది.

"ఇంకా నిద్రపోలేదా?"- అన్నాడు సుజాత భర్త.

"నిద్రరాలేదు"- అన్నది.

"తలనిండా అన్ని ఆలోచనలుంటే నిద్ర ఎలావస్తుంది"- ఆమె నున్నని చెక్కిళ్ళను నిమురుతూ అన్నాడు.

"ఉదయంనుంచి మీ రెందుకలా వున్నారు"- అన్నది.

"సమాజం నుంచి దీన్ని చూచి. రోజురోజుకు వికాలం కావలసిన మానవ హృదయాలు యిలా ముకుళించుకొని పోతున్నాయేమా అని. ఒక స్త్రీ పదిమందిలో తిరిగినంతమాత్రాన నైతిక పతనం పొందుతుందా? ఇల్లు వదలకుండా వున్నంతమాత్రాన పతివ్రత వుతుందా? నాలుగు గోడలమధ్యన వుండేవారు ఎంతమంది కళ్ళుదాటున దొంగబ్రతుకులు బ్రతకటంలేదు. పదిమందిలో తిరిగేవారు ఎంతమంది నీతిగా వుండటంలేదు"- వుద్వేకంతో తన బాధనంతా వెల్లడించాడు.

విలాసము, విలాసంగా మారినట్లనిపించింది సుజాతకు. పోలాహలం ఆ మృత మాధుర్యాన్ని చిలికినట్లు తోచింది.

మెల్లిగా ఆమెపైకి ఒరిగి తనకౌగిలిలోకి తీసుకున్నాడు సుజాతను.

స్తంభించిన వాతావరణం ద్యాన వదిలింది. చెట్లఆకులు కదిలాయి. నక్షత్రాలు సంతోషంగా గుసగుసలాడాయి.

తెల్లవారింది. సుజాత ఏదోపనిమీద బైటకెళ్ళేందుకు వరండాలోకి వచ్చింది. నీరజ, తన వరండాలో కూర్చొనివుంది. ప్రక్కఆవిడతో ఏదోఅన్నది. ఇద్దరూ వ్యంగ్యంగా నవ్వుకున్నారు. ఇదంతా లెక్కచెయ్యకూడదనుకుంది సుజాత. తన కార్యక్రమాల్లో తిరుగుతూనేవుంది.

నీరజ భర్త, ఆతనిస్నేహితుల ప్రోత్సాహంతో ఎం. ఎల్. ఏ. గా నిలువాలను కున్నాడు. ఆ కారణంగా నీరజకూడా చిరిలేకుండా కాలుబైటపెట్టి ప్రచారం చెయ్యవలసి వచ్చింది. ఇందుకు తనభర్తే నీరజను ప్రోత్సహించాడు.

నీరజ యిల్లువదిలి పదిమందిలోకివచ్చే ముందు సుజాత జ్ఞప్తికొచ్చింది. కాని సుజాతలా తాను నైతికపతనం పొందకూడదనుకుంది. పదిమందిలో తిరిగినంత మాత్రాన తన పాతివ్రత్యాన్ని కాపాడుకోలేనా?- అనుకుంది నీరజ. ఈ విషయంలో సుజాతలా గాక ఆదర్శంగా నిలవాలనుకుంది.

రోజులు గడుస్తున్నాయి. ఏపనీ లేకుండా గోళ్ళుగిల్లుకుంటూ యింట్లో కూర్చున్నదానికంటె, పదిమందిలో తిరిగి, పదిమంది బాధలు తెలుసుకొని, పదిమందికి చేదోడు వాదోడుగా వుండటంలో నీరజకు అనంతమైన ఆనందం తృప్తి కనుపించాయి.

కాని-

తాను పదిమందిలో తిరగటం, పదిమందిమగాళ్ళు తనయింటికిరావటం, రాత్రి ప్రొద్దుపోయి యింటికిరావటం, విమర్శ

—తరువ 10 వ పేజీలో

ఎటువంటి పంటకైనా
ఎటువంటి భూమికైనా
↓
సుఫల
20 : 20
(ట్రాంబేవారి సరికొత్త మిశ్రమ ఎరువు)

सुफला

సుఫలలో ఏమున్నది?

నత్రజని 20 శాతము - ఇందులో

- 48 శాతము నైట్రేట్ రూపంలో ఉండి వెంటనే మొక్కలు నవకంగా పెరగటానికి తోడ్పడుతుంది.
- 52 శాతము అమోనియా రూపంలో పెరిగే పంటకు సహాయపడి వృద్ధిచేస్తుంది.

ఫాస్ఫేటు 20 శాతము

- నూటికి నూరుపాళ్ళు సంపూర్ణంగా వినియోగం అవుతుంది. అందులో 30 శాతం వెంటనే నీటిలో కరిగి మొక్కలు వెంటనే పీల్చుకునే రూపంలో వుంటుంది.

ఇతర పోషక పదార్థములు —

- మెగ్నీషియం — మెగ్నీషియం ఆక్సైడ్‌గాను దాదాపు 1 . 75 శాతము.
- గంధకం — సల్ఫర్ ట్రైఆక్సైడ్‌గా 1 శాతము.
- కాల్షియం — కాల్షియం ఆక్సైడ్‌గా 14 శాతము.

★ ఆంధ్రరాష్ట్రంలో ప్రతిచోటా అనుమతి పొందిన మా స్థానిక డీలర్లవద్ద సమృద్ధిగా లభిస్తుంది ★
★ ఉచిత భూసార పరీక్షకు, వ్యవసాయ విషయాల సలహాలకు క్రింది చిరునామాకు వ్రాయండి ★

ప్రాంతీయ ఆఫీసు:-
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్,
5-10-173, ఫతేమైదాన్‌రోడ్డు, హైదరాబాద్ - ఫోన్ - 37616.

జమీన్‌రైతు

సంవత్సరం చందా రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

## WANTED

A Warden for a hostel. Apply with qualifications, previous experience and minimum salary required: To

P. B. No. 29.
GUDUR.

## VISVODAYA BOYS' HIGH SCHOOL

KAVALI, Nellore (Dist.)

Wanted applications before 30-6-68 for the post of a Junior Telugu Pandit from the Oriental Title holders with Pandits Training or Secondary Grade training. Copy of the application should be sent to the D. E. O. Nellore.

—M. Ramanuja Rao Naidu,
Correspondent.

## నర్సారావుపేట సబ్‌కోర్టులో

S. C. 122/60. E P. 105/66.

కాం॥ శెట్టి నాగభూషణం —డి. హో.
రావూరి సీతారామమ్మ —ప్రతివాది.

యీ క్రింది నమోదు చేసిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి యీ డిక్రీబాకీక్రింద పై కోర్టువారి యెదుట 15-7-1968 తేదీన వేలం జరుగును గాన కావలసినవారు ధరావత్తుతోసహా హాజరు అయి పాటలలో పాల్గొనవలసినదిగా తెలుపబడమైనది.

గుంటూరు జిల్లా, నర్సారావుపేట తా॥ వేలూరుగ్రామంలో రేటు రావూరి వెంకట సుబ్బయ్యగారలూరు జె. డి. స్వాధీనహక్కు భుక్తములలోయున్న వేలం కావలసిన స్థిరాస్తి వివరము:-

వేలూరు గ్రామంలోని కాపురముచేయు దాబాయిల్లు-ఖాళీస్థలంకు హద్దులు: [తూ] రావూరు సాంబయ్య యిల్లు, [ద] టుక్కవల్లి అప్పయ్య [ప] పావులూరి నానరయ్య, [ఉ] బజారు. ఈ హద్దులమధ్య యం. 0-08 సెంట్లు స్థలమున్నూ అందులో కట్టియున్న 3 గదులపాటు దాబాఇల్లున్ను దానికివుండు వున్న యావత్తు విశిష్ట కల్ప సామానుసహా రూ. 2000/- వేలంవాయిదా 15-7-68.

—టి. వి. రాఘవయ్య, వాదివకీలు.

## కొవ్వూరు 1 వ అడిషనలు డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో

E. P. 582 of 67 S. C. 121 of 67

గారపాటి వెంకటరత్నము. —వాది.
చిన్నర్తి గెరటయ్య. —ప్రతివాది.

యీ నెంబరు డిక్రీబాకీ ప్రతివాది తాలూకు పశ్చిమ గోదావరిజిల్లా వేగేశ్వరపురం సబు రి॥ లో చేరిన కొమ్మరగుంట గ్రామం తాలూకు [తూ] గారపాటి నాగమ్మ ఇల్లు గ. 40 లు, [ప] రాజవీధి గ. 30 లు, [ఉ] పుంత గ. 40 లు, [ద] పుంత గ. 30 లు. యీ హద్దుల మధ్య 1200 చ. గ. లు స్థలం లేక 3 చ. డెకామీటర్లు 33 చ. మీటర్లులో వున్న నాల్గుదూలముల మిద్దెయిల్లు తల్పులు, ద్వారబంధములు, పై కప్పుసహా పైకోర్టువారియెదుట 27-6-68 తేది పగలు 11 గంటల లగాయితు వేలం వేయబడును. వాది కిమ్మతు రు. 400-00 అయినా కిమ్మతు రు. 500-00 లు.

—పాతూరి వీరభద్రరావు, అడ్వకేటు.

Edited, Printed and Published by
N. Sree Ramamurthy
at The Zamin Ryot Press,
170, Thipparajuvari Street,
NELLORE (A. P.)




## జిఎస్‌ఎఫ్‌సి వారి అధికాధికముగా అమ్ముడైపోతున్న రసాయనిక ఎరువులు...

వాటి నాణ్యతకు, రూపమునకు, హెచ్చు ఆహార పోషణ పదార్థములకు, వాటిని సరియైన స్థితిలో ఉంచుటకు ప్రత్యేకమైన శ్రద్ధతో ప్యాకు చేయబడి...

## ఇప్పుడు లభిస్తున్నాయి...

ఎంతో సరసమైన ధరలకు ఏ యితర రసాయనిక ఎరువు కంటె మీ డబ్బుకు ఎక్కువ మొత్తము పోషక పదార్థములను కలిగి, పై పూత లేకుండా మరియు 50 కి.గ్రా. స్టాండర్డ్ సంచులలో.

జిఎస్‌ఎఫ్‌సి యూరియా...

46.2% నైట్రొజన్ కలది. నేడు భారత దేశములో లభిస్తున్న ఎంతో పొదుపైన మరియు నైట్రొజన్ సంబంధమైన ఎరువులలో యిది ఒకటి— చక్కని, తెల్లని గింజల రూపములో—పై పూత లేదు కనుక ఎక్కువ పోషకవంతమైనది.

జిఎస్‌ఎఫ్‌సి వారి అమ్మోనియం సల్ఫేట్...

ఎంతో నచ్చిన బియ్యపు గింజల రూపములో—20.6% నైట్రొజన్ కలది—వరి మొదలైన పంటలకు దివ్యమైనది. మట్టిలో కలపుటకు మరియు పై పూతకు.

జిఎస్‌ఎఫ్‌సి వారి "సామ్రాట్" అమ్మోనియం ఫాస్ఫేట్...

చక్కని గింజల రూపములో. దానిలో 20% నైట్రొజన్ మరియు 48% ఫాస్ఫరస్ వంటి హెచ్చు మొక్కల పోషక పదార్థములతో— వేరుసెనగ, అన్ని ధాన్యముల పంటలు, చెరుకు, ప్రత్తి, గోధుమ, రాగులు మొ॥ వాటికి దివ్యమైనది. పై పూత లేదు కనుక ఎక్కువ పోషకవంతమైనది.

మీరు "జి" మార్కు ఎరువులను కొంటే మీకు హై ఎనాలిసిస్ ఎరువులే కాకుండా...

ఉచితమైన అమ్మకము ముందు వెనుక సర్వీసు లభిస్తుంది. వ్యవసాయదారులకు పంటలు, తయారులు, ఎరువుల వాడకము, లాభసాటి వ్యవసాయమునకు పొలముల నిర్వహణల మీద సలహాల రూపములో యీ సర్వీసు లభిస్తుంది...జిఎస్‌ఎఫ్‌సి యొక్క శ్రేష్ఠమైన మరియు నిజమైన స్వదేశీ తయారులను గురించి వివరములకు మా వచ్చే ప్రకటనలో చూడండి.

జిఎస్‌ఎఫ్‌సి భారతదేశపు ప్రగతికి పట్టుకొమ్మ

గుజరాత్ స్టేట్ ఫెర్టిలైజర్స్
కంపెనీ లిమిటెడ్
ఫెర్టిలైజర్ నగర్, జిల్లా: బరోడా